వీర జవాన్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

- బిజెపి ఎన్నికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్

వీరజవాన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఈటల రాజేందర్, తదితరులు

కొండుర్గు, ఆగస్టు 28, (ప్రభాతవార్త) : దేశ రక్షణ కోసం సేవలందించి ట్రక్కు బోల్తాపడిన సంఘటనలో వీర మరణం పొందిన స్వర్గీయ నీరటి చంద్రశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకోని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని బీజేపీ ఎన్నికల కమిటీ ఛైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మండల పరిధిలోని తిర్మన్ దేవునిపల్లికి వెళ్లి వీరజవాన్ చిత్రపటానికి, ఘాట్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 12 సంవత్సరాల పాటు దేశరక్షణలో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో వీరమరణం పొందిన జవాన్ స్వర్గీయ నీరటి చంద్రశేఖర్ ముదిరాజ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. వీర జవాన్‌కు కేంద్రం ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల అలలవెన్స్‌లు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ విమోచన కమిటీ ఛైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ స్థాయయి నాయకులు అందె బాబయ్య, పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు ఇసారి సత్యనారాయణ, కోమరబండ శ్రీశైలం, నరేష్,, మోడ్సు కిరణ్,, ఇసారి లింగం, పేరుమళ్ల యాదయ్య, సున్నాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5న తీజ్ ఉత్సవాలు

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

తెలంగాణ బంజారా తీజ్ ఉత్సవాలను స్థానిక అంబేద్కర్ భవనంలో సెప్టెంబర్ 5న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలియజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో బంజారా తీజ్ ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను సంబంధిత అధికారులతో కలసి ఆవిష్కరించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, డిడబ్ల్యూఓ లలిత కుమారిలతో పాటు వైస్ ఎంపిపి విజయ్ కుమార్, కౌన్సిలర్ చంద్రనాయక్, సర్పంచ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కీసర, ఆగస్టు28, ప్రభాతవార్తః

తిమ్మాయిపల్లి గ్రామంలోని సర్వే నంబరు 70లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్ల నిర్మిస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 70లో ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమార్కులు, ప్రజాప్రతినిధుల సహకారంతో 60 గజాల చొప్పున ప్లాట్లు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా వాణిలో ఫిర్యాదు చేశారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి దగ్గరి నుండి 8 నుండి 10 లక్షల వరకు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా దాటవేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని తిమ్మాయిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజలకు మంచి సేవలు అందిస్తే మనసుకు సంతృప్తి

-మిషన్ భగీరథ కార్యదర్శి స్మీత సబర్వాల్

పరిగి ఆగస్టు28, ప్రభాతవార్త :

ప్రజలకు మంచి సేవలు అందిస్తే మనసుకు సంతృప్తినిస్తుందని మిషన్ భగీరథ కార్యదర్శి స్మీత సబర్వాల్ అన్నారు. సోమవారం రాఘవపూర్ నీటి శుద్ధి కేంద్రం ఆవరణలో నిర్మించిన శిక్షణ కేంద్ర భవనానికి మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ జి.కృపాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మలతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా రెండు రోజులు నిర్వహించిన మిషన్ భగీరథ సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శిక్షణ పొందిన మిషన్ భగీరథ సహాయకులు చేయాల్సిన పనులు, శిక్షణలో పొందిన అనుభూతులపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టి కోటికిపైన కుటుంబాలకు రక్షిత మంచి నీరును అందించడం జరుగుతుందన్నారు. ఏదొక జన్మలో చేసిన పుణ్యమో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించి గౌరవం పెంచుకోవాలని ఆమె సూచించారు. మిషన్ భగీరథ నీటి ద్వారా కలిగే ప్రయోజనాలు శిక్షణ పొందిన సహాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా పైపుల లీకేజీలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆమె సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ సర్వీసుల మేరకు అనుభవమున్న వీఆర్ఏలు మిషన్ భగీరథలో ఉద్యోగం పొందిన మీరు ఇంకా మెరుగైన అనుభవమున్న వీఆర్ఏలు మిషన్ భగీరథలో ఉద్యోగం పొందిన మీరు ఇంకా మెరుగైన సేవలందించవచ్చని ఆమె అన్నారు. ప్రతిభ, కష్టపడే తత్వం ఉన్న వ్యక్తులకు మిషన్ భగీరథలో మంచి స్థాయికి ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీటి ప్రజలకు అందించడంలో ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని ఆమె అన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... తాగునీరు మంచిగా ఉంటే ప్రజలు జీవన పరిణామాలు బాగుంటాయన్నారు. బ్రతకడానికి నీరు ఎంతో అవసరమని అలాంటి మంచినీరు ప్రజలకు అందిస్తే ఆదాయం ఇచ్చిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. గతంలో గ్రామ రెవెన్యూ సహాయకులు నుండి ప్రభుత్వం శాశ్వత ఉద్యోగస్తులుగా నియమకాలు ఇవ్వడం జరిగిందని బాధ్యతలు పూర్తిస్థాయిలో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మంచి సేవలందిస్తూ గర్వంగా చెప్పుకునేలా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ ద్వారా మన బాధ్యత తగ్గటూ పని చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు చెన్నారెడ్డి, జ్ఞానా కుమార్, రాంచందర్, లలిత, వినోబా దేవి, చంద్రమౌళి, మధుబాబు, ఎస్ఇ ఆంజనేయులు, ఇఇ బాబు శ్రీనివాస్, డిఆర్‌డిఓ కృష్ణన్, ఆర్డీవో విజయకుమారి, తహసీల్దార్ దానయ్య, ఎంపిడివో శేషగిరి శర్మ, ఎంపివో దయానంద్ ,రాగవపూర్, జాఫర్ పల్లి సర్పంచ్‌లు జగన్ అనితలు, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి

-అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

బాబగూడ గ్రామంలో శివాలయం నిర్మాణంకు భూమి పూజ చేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు

శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త

మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు, తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామంలో శివాలయం నిర్మాణంకు మంత్రి మల్లారెడ్డి విచ్చేసి భూమి పూజ చేశారు. అదే విధంగ ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఎస్సీ కాలనీలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రంను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. మహిళలకు 30 కుట్టుమిషన్లను అందజేసినట్లు మహిళలు శిక్షణ పొంది స్వయం ఉపాధిని పొందాలని మంత్రి సూచించారు. పలువురు బిజెపి నుంచి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బాబగూడ గ్రామంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న ఈ శివాలయానికి తన పూర్తి సహకారం ఉంటుందని 5లక్షల రూపాయలు విరాళంగ ఇస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైతే మరిన్ని రూపాయలు ఇస్తానని మంత్రి అన్నారు. శివాలయానికి మంచిగ నిర్మించాలని దాతల నుంచి నిధులు సమీకరించుకోవాలని ఆయన సూచించారు. మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత కుట్టు మిషన్లు పొంది జీవనోపాధిని పొందవచ్చని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పలువురు బిజెపి నుంచి బిఆర్ఎస్ పార్టీలో పలువురు నాయకులు చేరటం జరిగిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే గ్రామాల అభివృద్ధి జరిగిందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్ఎంపిపి సుజాత, గ్రామ సర్పంచు మేడి లతరవి, ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర, ఎంపిటిసి కె.అశోక్, ఉపసర్పంచు ఎస్.భాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల రైతకన్వీనర్ కె.కృష్ణారెడ్డి, అలియాబాద్ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, బాబగూడ గ్రామ పలువురు వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, పలువురు మండల నాయకులు సతీష్‌రెడ్డి, జగదీశ్ గౌడ్, ప్రభాకర్, వెంకటేరెడ్డి, మైసయ్య, రమేశ్,, చాంద్‌పాష, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

స్వంత ఊరు నుంచి ఎన్నికల నగారా పూరించిన మాజీ ఎమ్మెల్యే

-కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలి -మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి,తిరుపతిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్, ఆగష్టు 28ప్రభాతవార్త

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మద్దతుగా ఆయన గెలుపు కోసం స్వంత ఊరు రావులపల్లి గ్రామం నుంచి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఎన్నికల నగారాను పూరించాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డితో కలసి గ్రామంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఒక టర్మ్ తనకు అవకాశం ఇవ్వాలన్న ఒప్పందంతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నేడు అధికార దాహంతో స్థానిక ఎమ్మెల్యే మాట మార్చాడని గురునాథ్‌రెడ్డి ఆరోపణలు చేశారు. నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నియోజకవర్గంలోని గ్రామాల్లో సరైన రహదారు వ్యవస్థ లేక అభివృద్ధి పడకేసిందని విమర్శించారు. కానీ తీరని సమస్యలు తీర్చినట్లు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే ఏ సమస్య తీర్చాడో అతడే చెప్పాలని విమర్శించారు. పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్ళు ఎక్కడని మాజీ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. అందుకే నియోజకవర్గ అభివృద్ధికై కుటుంబ సభ్యుల సూచన మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి దయాదాక్షిణ్యాలతో గెలు పొందిన ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి, నాడు రేవంత్‌రెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల ప్రచారం చేసుకోవాలని దౌర్జాన్యాలు చేస్తే కొడంగల్ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అంతకుముందు గ్రామంలో నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం కాంగ్రెస్‌పార్టీ జెండాను అవిష్కరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు పీసీసీ ప్రతినిధి ఎండీ. యుసుఫ్, నందారం ప్రశాంత్ అన్నకిష్టప్ప, సీసీ వెంకటయ్య, లోకూర్తి జయతీర్థాచారీ, మురారి వశిష్ట, శ్రీనివాస్‌రెడ్డి, కొడంగల్ నయ్యూం పాల్గొన్నారు.

రూ.8 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం

ఎన్ఎఫ్‌సీనగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త:

భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌ప ర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ పేర్కొన్నారు. ఘటకేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఆమె కమీషనర్ సాబేర్‌అలీతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ నిధులు రూ.8 లక్షలతో నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. 3వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ బస్తీ దవాఖానా ఎదురుగా అంకుశాపూర్ రోడ్డు వద్ద డ్రైనేజీ నీరు రోడ్డు పైకి వస్తుండటంతో వర్షానికి వరద నీరు ఇళ్లలోని చేరుతుండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించగా పనులు చురుకుగా జరుగుతుండటంతో పర్యవేక్షించి తగిన సూచనలు చేశారు. చిన్న గుంతలకు మరమ్మత్తులు మట్టి పోయించే పనులు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీతరెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, దూసరి బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు కరణ్‌జోకర్, బస్వరాజ్ పాల్గొన్నారు.

మీసేవా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

-ఎమ్మెల్యేకు మీసేవా నిర్వహకుల వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న మీసేవా నిర్వహకులు

కొడంగల్, ఆగష్టు 28ప్రభాతవార్త

మీసేవా కేంద్రాల నిర్వహకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మీసేవా కేంద్రాల నిర్వహకులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల మీసేవా కేంద్రాల నిర్వహకులు ఎమ్మెల్యేకు మీసేవా సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మీసేవా ద్వారా 2017 డిసెంబర్ నాటికి రూ.10కోట్ల లావాదేవిలు జరుగడంతో ఐటీ రంగానికి కేంద్ర స్థాయిలో గుర్తింపు వచ్చింది తప్ప రూ.10కోట్ల లావాదేవిలు చేసిన వారికి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీసేవా కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, మీసేవా కమీషన్‌ను పెంచుతూ గతంలో లాగా బ్యాంకు నుంచి రైతులకు రుణాలు పొందేందుకు పహణీలు, ఆర ఓఆర్ సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ధరణీ సర్వీసులను కేవలం మీసేవా కేంద్రాల్లో మాత్రమే వర్తింప జేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతు ఐటీ శాఖమంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి మీసేవా సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీసేవా నిర్వహకులు ముజీబుల్లా, కంరోద్దిన్, ఖాజాపాషా, రాంగోవిందు, కిశోర్, ఇబ్రహీం, రాఘవేందర్ పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

వికారాబాద్ కలెక్టరేట్‌లో ప్రజావాణ దరఖాస్తులు తీసుకుంటున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న పలువురు జిల్లా అధికారులు

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన పజల నుండి వారి సమస్యలపై 163 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుండి ఎంతో నమ్మకంతో వచ్చిన వారి సమస్యలను అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28, ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు విచ్చేసి అర్జీలను ధరఖాస్తులను, వినతులను, ఫిర్యాదులను ఆయనకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగ 96 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో పాటు డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన వాటిని వెంటనే పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను వేగవంతం చేస్తాం

-జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ -వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వైనం

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28, ప్రభాతవార్త

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేస్తామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఆర్ఓ, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నగరం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా ఫించన్లు, గొర్రెల పంపిణీ, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళితబంధు, ఇంటి పట్టాల పంపిణీ, జిఒ 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, పలు అంశాలపై జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, సలహాలను పాటిస్తూ జిల్లా వ్యాప్తంగ అన్ని కార్యక్రమాలను ఎప్పటికపడు అమలు పరుస్తున్నామని సిఎస్‌కు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు కృషి జరుగుతుందన్నారు. తెలంగాణకు హరితహారంలో లక్ష్యం సాధించే దిశగ మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. గొర్రెలను సేకరించి పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. బిసి, మైనార్టీ సంక్షేమ పథకాలను జిల్లాలో లబ్దిదారులను గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేస్తున్నామన్నారు. కారుణ్యనియామకాలు జిల్లాలో పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ : మల్‌రెడ్డి రంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరికల దృశ్యం

యాచారం, ఆగస్టు 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తక్కలపల్లి తండ్రా, నక్కగుట్ట తండా గ్రామాలకు చెందిన సుమారు 100 మంది గిరిజనులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ జ్యోతి శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌కు ఆకర్షితులై పలువురు ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలన్నారు. గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అమృత సాగర్, మస్కు నర్సింహ, అక్బర్, సుదర్శన్‌రెడ్డి, ఉప్పల భాస్కర్‌గుప్తా, మోటే శ్రీశైలం, లక్ష్మారెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, అఖిల్, జయప్రకాష్, పాండునాయక్, రాజేందర్‌నాయక్ పాల్గొన్నారు. కాగా ఇస్లావత్ నందు, రాజు, కిషన్, శేఖర్, వినోద్, హనుమంతు, రమేష్, నందు, గిరిబాబు, శ్రీరాములు, ఈశ్వర్, వినోద్, శ్రీను, వరుణ్, పాండు, భాన్‌సింగ్, లచ్చిరాం, లక్పతి, చంద్యి, బుచ్చమ్మ, రూప్లీబాయి, లక్ష్మీ, చింప్లి, రజిత, అనురాధ, సుజాత, భాగ్యమ్మ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

పేదలకు సంక్షేమమే పరమవాధి

ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: పేదలకు అండగా ఉంటూ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే పరమవాది అని మాజీమంత్రి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఖైరతాబాద్ తన నియోజక ప్రాంతం అయిన పలు బస్తీల, కాలనీలలో పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్థానికంగా ప్రధాన సమస్యలైన వాటిపై దానం దృష్టికేంద్రీకరించారు. రోడ్లు, మంచినీరు, విద్యుత్, వీధిదీపాలు, తదితర వంటి వాటిపై నాగేందర్ ఫోకస్ పెట్టారు. చిన్న సమస్యలు స్వయంగా ఆయన దృష్టికి వచ్చిన వెనువెంటనే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సమస్యలను పరిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

ఖైరతాబాద్ కార్పొరేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: అన్ని రంగాలలో స్థానికంగా ప్రజలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని రాబోయేది తమ ప్రభుత్వమేనని ఖైరతాబాద్ కార్పొరేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి చెబుతున్నారు. ఆమె నియోజక వర్గం స్థాయిలోని బస్తీల, కాలనీలలో పర్యటిస్తూ కాంగ్రెస్ భవిష్యత్తులో చేపట్టబోయేది సూచిస్తున్నారు. 'హాత్ సే హాత్' అంటూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను స్థానికంగా ప్రజలకు వివరిస్తున్నారు. విజయారెడ్డి వెంట అధికశాతం మహిళలే ఉంటడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

పాఠశాలలో గ్రీన్ కలర్ డే

ఆకుపచ్చ వర్ణంలోని వివిధ ఆకృతిలో విద్యార్థులు

జీడిమెట్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో సోమవారం గ్రీన్ కలర్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆకుపచ్చ వర్ణంలోని వివిధ ఆకృతిలో ముస్తాబై సందడి చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణరెడ్డి మాట్లాడుతూ ఆకుపచ్చ రంగు ప్రకృతికి ప్రతీక అన్నారు. పచ్చధనంతో తుళతూగే పైరులు, అడవిలో మానవాళితో పాటు సమస్త జీవరాసులు పులకించిపోత యాన్నారు. కార్యక్రమంలో చైర్మన్ కోటిరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రవిచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

నిజాంపేట నగరపాలక సంస్థ మేయర్ నీలారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీలారెడ్డి

నిజాంపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త : అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనని నిజాంపేట నగరపాలక సంస్థ మేయర్ నీలారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులతో ఆమో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నిజాంపేట కమాన్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. అనంతరం మేయర్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఆయా డివిజన్ల లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితంగా పూర్తి చేయాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. కార్యక్రమంలో కమీషనర్ రామక్రిష్ణరావు, కార్పొరేటర్లు, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం

మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సగర సంఘం

మెహిదీపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త : కార్వాన్ సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 3న కార్వాన్‌లో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం నూతన అధ్యక్షులు కోడూరు శ్రీధర్‌సాగర్ తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోడూరు శ్రీధర్‌సాగర్ మాట్లాడుతూ.. సగర కులస్తుల అభివృద్ధికోసం సఘం సభ్యులు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. మేయర్‌ను కలిసిన వారిలో బలరాం సాగర్, సంద వెంకటేష్, అంబటి అనీల్, పురుడు శ్రీకాంత్, రాజేశ్వర్ సాగర్, నర్సింగ్ సాగర్‌లు ఉన్నారు.

షాపూర్‌నగర్‌లో ఉద్రిక్తత

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అరెస్టు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ ఇళ్లు, క్యాంప్ కార్యాలయ ముట్టడికి యత్నించిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌తో సహా వందలాది మంది పార్టీ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేయడంతో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంవద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జీడిమెట్ల సర్కిల్ఇన్‌స్పెక్టర్ పవన్. గద్గిరిగుట్ట సర్కిల్ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు బలగాలు కూన శ్రీశైలంగౌడ్ ఇంటికి చేరుకుని ఆయనను బయటకు వెల్లనీయకుండా ఇంట్లోనే ఉంచి గేటుబయటనుండి తాళం వేయడంలో కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యారు. డబుల్‌బెడ్‌రూమ్‌ల పంపిణీ జాప్యంతోపాటు ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందంటూ బిజెపి కార్యకర్తలు భారీఎత్తున శ్రీశైలంగౌడ్ నివాసానికి చేరుకుని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసు వాహనాలకు అడ్డంపడ్డారు. దీనితో పోలీసులు శ్రీశైలంగౌడ్‌తోపాటు పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ఈసందర్భంగా విలేకరులతో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తాము శాంతియుత ఆందోళన నిర్వహిస్తుండగా పోలీసులు ఉద్దేశపూర్వకంగా తమ కార్యకర్తలపై , తనపైదాడికి యత్నించారని ఆందోళన వ్యక్తంచేశారు. 2018లో డబుల్‌బెడ్‌రూమ్‌ల ఆశచూపి ప్రజలనుండి ఓట్లుదండుకుని గెలిచిన కె.పి.వివేకానంద్ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచారని విమర్శించారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలతో తాము ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎన్ని అడ్డందుకువచ్చిన వెనుదిరిగే ప్రసక్తి లేదన్నారు. రెండు సార్లు ఎంఎల్ఎగా గెలిచి ప్రజల్ని మోసగించిన స్థానిక ఎంఎల్ఎకు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. తాను శాసనసభ్యులుగా చేసిన ఐదేళ్లలో 10వేల ఇళ్ల పట్టాలని పంపిణీచేశానని, సుమారు 25వేల ఇళ్లను నిర్మించి పేదలకు పంపిణీచేశానని గుర్తుచేశారు. తెలంగాణ పోలీసులు టిఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారన్నారు.

ముదిరాజ్ మహాధర్నా విజయవంతం చేయాలి

చిన్నంగి వెంకటేశం

సమావేశానికి హాజరైన ముదిరాజ్ నాయకులు

దుండిగల్, ఆగస్టు 28 ప్రభాతవార్త: ముదిరాజ్‌లకు జరుగుతున్న అవమానాలు, అన్యాయాలకు నిరసనగా మంగళవారం ఉదయం 9గంలకు గండిమైసమ్మ చౌరస్తాలో జరిగే మహాధర్నాకు ముదిరాజ్ బిడ్డలు పెద్ద ఎత్తున తరలి రావాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు చిన్నంగి వెంకటేశం పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం గండిమైసమ్మలో కొరివి రాముముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60లక్షల మంది ఓటర్లు ఉన్న ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం దారుణమన్నారు. ముదిరాజ్‌లకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, సాయిప్రతాప్, సుగ్రీవుడు, సత్యనారాయణ, సాయిబాబా, బాలరాజు, మల్లేష్, యాదగిరి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు : లాస్య నందిత

మెరుగైన వైద్యానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్,ఆగస్టు 28 ప్రభాతవార్త: పేదప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేకొని ప్రయోజనం పొం దాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తెలిపారు. 5వ వార్డు కాకగూడ బాలాజీ కాలనీలో నివాసం ఉంటున్న కిష్టయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ప్రముఖ సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త సహకారంతో దివంగత ఎమ్మెల్యే సాయన్నను సంప్రదించారు. దాంతో ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.37 వేల చెక్కును సోమవారం లాస్య నందిత చేతుల మీదుగా అందజేశారు. కుటుంబ సభ్యులు లాస్య నందితకు, సహకరించిన తేలుకుంట సతీష్ గుప్తకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సదానం ద్ గౌడ్, మధు ముదిరాజ్, మహేశ్,ఉమా శంకర్, నిత్యానంద్ పాల్గొన్నారు.

మరింత పారదర్శకంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు

కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ డివిజన్ దత్తాత్రేయనగర్‌లో గ్లాండ్‌ఫార్మా లిమిటెడ్ సౌజన్యంతో రూ.లురెండు కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వపాఠశాల అభివృద్ధి పూర్తయిన సందర్భంగా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ కార్పొరేటర్లు కె.ఎం.గౌరీష్, బొడ్డు వెంకటేశ్వరరావు, స్వామి వడ్ల, దేవరకొండ శ్రీనివాస్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త : విద్యార్థులు లక్షసాధన దిశగా నిరంతరం శ్రమిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని దత్తాత్రేనగర్‌లో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వపాఠశాలను ఆయన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, సంక్షేమ సంఘ అధ్యక్షులు స్వామివడ్లలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. . కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంజనేయులు, ఎంఎల్ఓ జి.రమేశ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దత్తత్రేయనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు స్వామివడ్ల, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, టిఆర్ఎస్ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, సంక్షేమసంఘ ప్రతినిధులు యాదగిరి, అశోక్, గోవిందరాజు, ఉత్తరయ్య, శ్రీనివాస్, మహిళా నాయకులు సరస్వతి, సావిత్రి, జరీనా పాల్గొన్నారు

చిత్తశుద్ధి పట్టుదల కృషితో ఏలక్ష్యాన్నైనా సాధించవచ్చు

తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి కె.హారిత

జాతీయస్థాయి సంగీత నృత్యపోటీ ప్రదర్శనల్లో ఓ దృశ్యం

నాంపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రతీఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకొని ఆ లక్ష్యసాధనకు చిత్తశుద్ధి, పట్టుదల, అకుంటితదీక్షతో కృషిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి కె.హారిత అన్నారు. పనిపట్ల ఇష్టంతో మనస్ఫూర్తిగా చేస్తే జీవితంలో సర్వతోపురోభివృద్ధి సాధించవచ్చని హితవుపలికారు. సారస్వత పరిషత్తులో వారంరోజులపాటు నవ్యనాటక సమితి నిర్వహణలో జరుగుతున్న 48వ అకిలభారత సంగీత నృత్యపోటీల 3వరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.హారిత ఈ పోటీల్లో పాల్గొనే యువకళాకారులందరూ క్రీడాస్ఫూర్తితో తమ ప్రతిభను చాటుకోవాలని సూచిస్తూ సంస్థ గత ఆరున్నత దశాబ్దాలుగా చేస్తున్న సాంస్కృతిరంగ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న జి.వసుంధర, సంస్థ అధ్యక్షుడు వి.విజయకుమార్, సుధామాల, లక్ష్మీమానస, సుధారాణి తదితరులతో కలిసి పలువురు నాట్యగురువులను ఘనంగా సత్కరించారు. ఈనాటి సంగీత నృత్య పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగాల నుండి 35కుపైగా కళాకారులు అద్భుత కూచిపూడి నృత్యప్రదర్శనలతో పోటీపడి ఆహుతులను ఆకట్టుకున్నారు.

అమిత్ షాను కలిసిన బిజెపి నాయకులు

కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షాను కలిసిన జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగష్టు 28 ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను జిహెచ్ఎంసి కౌన్సిల్ విప్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కలిశారు.ఖమ్మంలో జరిగిన రైతు గోస-బిజెపి బరోసా బహిరంగ సభకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తరలి వెళ్లారు.బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభినందించారని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని సులేమాన్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీల నాయకులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఎస్ఎస్ఎఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంగటి రాజేష్

తార్నాక, ఆగస్టు 28 ప్రభాతవార్త: విద్యారంగంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ చీఫ్ అడ్వయిజర్ బిక్కసాని ప్రశాంత్, రాష్ట్ర అధ్యక్షులు సంగటి రాజేష్ పేర్కొన్నారు. స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 29న హబ్సిగూడలో నిర్వహించబోయే ఆవిర్భావ సభకు సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు ఎమ్మెల్సీ కవిత, మంత్రి శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ చైర్మన్ ఆంజనేయ గౌడ్ తధితరులు పాల్గొంటారని చెప్పారు. క్రీడాకారుల హక్కుల కోసం ఏర్పాటు చేసే సభకు క్రీడాకారులు, విధ్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : కొంతం దీపిక

కుమ్మరిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 28 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో ,అంగన్‌వాడి కేంద్రలో విద్యార్థుల చదువులకు ఆటకం జరగకుండా మౌళిక సదుపాయాలు మెరుగుపర్చాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం మోండా డివిజన్‌లోని కుమ్మరిగూడలోని ప్రభుత్వపాఠశాల అంగన్‌వాడి కేంద్రాలను పర్యటించి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని సూచించారు.

పేద విద్యార్థులను స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలి : శ్రీదేవి

అడ్డగుట్ట, ఆగస్టు 28 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలలో ్ల చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు స్వచ్ఛంద సంస్థలు తగిన ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకు రావాలని జూబ్లీ హిల్స్ రోటరీ క్లబ్ చారిటబుల్‌ట్రస్ట్ డైరెక్టర్ కొల్లూరి శ్రీదేవి తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న వంద మంది విద్యార్థినీలకు ఉచితంగా రోటరీ క్లబర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు రిజ్వాన్,హన్మంత్ రెడ్డి, కుమార స్వామి, మురళీ క్రిష్ణ, అభిషేక్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన జరిగింది.

ప్రభుత్వ స్థలంలో కోర్టు తీర్పు ప్రకారం అక్రమ నిర్మాణం అపాలి

సైఫాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర సిఎం కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్, జిహెచ్ఎంసి కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బేగంబజార్‌కు చెందిన సునీల్‌శర్మ, సరోజ్‌శర్మ, జ్యోతిశర్మ మాట్లాడుతూ 13 సంవత్సరాల క్రితం బేగంబజార్‌లోని జెన్సీ చోరైల్‌లో తాము నిర్మించుకున్న ఇంటిపక్కనే ఉన్న 23 గజాల ప్రభుత్వ స్థలాన్ని సమీప వ్యక్తి అక్రమించుకుని తమ ఇంటికి వెంటిలేషన్, గాలీ రాకుండా నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, జిహెచ్ఎంసి కమీషనర్, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించకోలేదన్నారు. చివరికి ఇంటి నిర్మాణం అపాలని జూనియర్ సివిల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం లేక్కచేయకుండా అతను ఇంటి నిర్మాణం చేస్తున్నారని, ఈ విషయాన్ని జిహెచ్ఎంసి అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ కుటుంబం గాలీ, వెలుతురు లేకుండా ఉక్కపోతతో జీవనం గడుపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్, కెటిఆర్ తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ అమర వీరులకు నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ పార్టీ

అమరవీరుల స్థూపం నివాళులు అర్పిస్తున్న మందడి అంజన్‌కుమార్‌యాదవ్, కత్తి వెంకటస్వామి తదితరులు

సైఫాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్త: విద్యుత్ ఉద్యమంలో అమరులైన వారికి సోమవారం బషీర్‌బాగ్‌లో అమర వీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి-పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు మందడి అంజన్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాలతో విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచడం జరిగిందనా న్నారు. చార్జీలు పెంపుదలకు వ్యతిరేకంగా నాడు కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఉద్యమంలో పోలీసులు కాల్పులలో అన్యాయంగా ముగ్గురు అమరులైనారని ఆందోళన వ్యక్తం చేశారు. నాటి నుంచి ప్రతి ఏడాది కాంగ్రెస్ పార్టీ అమరులకు నివాళులు అర్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రోహిన్‌రెడ్డి, కత్తి వెంకటస్వామి, కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు: మంత్రి తలసాని

చుట్టల బస్తీలో పర్యటిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట ఆగస్టు 28,ప్రభాతవార్త : తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలియజేసారు. సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని చుట్టల బస్తీలో మంత్రి శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కల్సి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెల్సుకున్నారు.ప్రధానంగా తమ బస్తీలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని సమస్యను పరిష్కరించాలని స్థానికులు మంత్రి ని కోరారు.అదనపు పైప్‌లైన్ ను ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని,వారం రోజులలో అదనపు పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని ప్రకటించారు.అదే విధంగా బస్తీలో సీవరేజ్ లీకేజీ సమస్య పరిష్కరించాలని కోరగా ,పూర్తి స్థాయిలో డీసిల్టింగ్ చేయాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించగా అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేస్తున్నామని పనులు ప్రారంభించాలని అదికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్,జోనల్ కమీషనర్ రవికిరణ్,ఆర్డీవో రవి,డీసీ శంకర్,ఈఈ సుదర్శన్,టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్,ఎలక్ట్రికల్ ఏడీఈ కృష్ణ,వాటర్ వర్క్స్ జీఎం సురేష్,బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ రాకేష్,తదితరులు ఉన్నారు.

తెలుగు భాష మధురమైనది సుసంపన్నమైనది

ఆచార్య సాగి కమలాకర శర్మ

మాట్లాడుతున్న ఆచార్య సాగి కమలాకర శర్మ

తార్నాక, ఆగస్టు 28 ప్రభాతవార్త: తెలుగు భాష మధురమైనది... సుసంపన్నమైనదని దానిని ముందు రతాలకు అందించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని ఆచార్య సాగి కమలాకర శర్మ పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామవారం నారాయణగూడలోని కేశవ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర శర్మ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వేమన సుమతి శతక పద్యాలు మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయన్నారు. విశ్వనాథ సత్యనారాయణ తదితరుల రచనలను ఉదహరిస్తూ విద్యార్థులల్లో తెలుగు పట్ల శ్రద్ధాశక్తులను పెంపొందించేందుకు ప్రయత్నించారు. గౌరవ అతిథులుగా పాల్గొన్న కోటం రాజు చంద్రశేఖర రావు ప్రసంగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి, విశ్వనాథ సత్యనారాయణ, శ్రీశ్రీ తదితరుల రచనలను రాగయుక్తంగా పాడి విధ్యార్థులను ఆలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వర రావు, కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, డా. కోట లక్ష్మి, అన్నపూర్ణ, న్యాయ నిర్ణేత శివప్రసాద్, డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఊటుకూరి కాళింది తధితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలను పూర్తిగా విధ్యార్థులే నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల తెలుబు విభాగం నిర్వహించిన పోటీలల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఆహ్లాదకరమైన వాతావరణంను అందించేందుకు పార్కుల అభివృద్ధి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ లోని పంచతంత్ర పార్కులో మొక్కలను పరిశీలిస్తున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంను అ

వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులు రాణించాలి

పెరటికోళ్లను పంపిణీ చేస్తున్న వైస్ చాన్సలర్

షాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త : వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతులు రాణించి, ఆర్థికంగా ఎదగాలని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో ఎస్సీలకు 100యూనిట్ల పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆర్థికంగా వెనుకబడిన షెడ్యూల్ కులాల వారు వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించే ఎదుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అందులోనే భాగంగా ఎస్సీలకు పెరటి కోళ్లను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రేగడి దోస్వాడ గ్రామాన్ని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ నుండి దత్తత తీసుకుని ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి సహాయ సహకారాలు అయినా ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పెరటి కోళ్ల పెంపకంతో పాటు మేకలను ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీటిలో సైతం ఎస్సీలను భాగస్వాములు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వెటర్నరీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ రఘునందన్, అసోసియేట్ అధ్యాపకుడు డాక్టర్ ఉదయ్‌కుమార్, జంతు ప్రొఫెసర్ డాక్టర్ నర్సింహా, వెటర్నరీ కాలేజ్ న్యూట్రిషన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు గోపాలకృష్ణ, డాక్టర్ సత్యనారాయణరాజు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ యానిమల్, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, రేగడి పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది శ్రీను, సాగర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

షాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త : గ్రామస్థులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అప్పారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ పూజితశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ యునానీ వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ వహాజుద్దీన్‌ఖాన్ 53మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఫార్మాసిస్టు అవివేలమ్మ, గ్రామస్థులు ఉన్నారు.

రైతులకు రూ 3.36 కోట్ల రుణమాఫీ : చైర్మన్ చంద్రశేఖర్

కందుకూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త: కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం లోని ప్రతి సభ్యుడు సంఘంలో కెవైసి నమోదు చేయించుకోవాలపి సంఘం అధ్యక్షులు డి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కెవైసి చేసుకున్నవారే సంఘంలో సభ్యత్వం కల్గిఉంటారని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫి సంఘంలొని 1015 మంది రైతులకు ఇప్పటి వరకు రూ 3.36 కోట్ల రూపాయల రుణమాఫి వచ్చిందన్నారు. సంఘం తరపున రుణాలు పొందడానికి దీర్గకాలిక అప్పులకోసం 105 మంది రైతులనుండి రూ 6 కోట్ల రుణ ప్రతిపాదనలను వచ్చాయన్నారు. పంటరుణాలకోసం 120 మంది రైతులనుండి కోటి రూపాలయల రుణ ప్రతి పాదనలు అందాయని ఇట్టి ప్రతిపాదనలను జిల్లా సంఘానికి నివేదించడం జరుగుతుందన్నారు. సంఘంలో రుణాలు తీసుకున్నవారు సకాలంలో చెల్లించి తిరిగిరుణాలు తీసుకోవాలని దానిద్వారానే రుణాలరేటు పెరుగుతుందని కొత్త వారికి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సంఘంలోని ప్రతి సభ్యులు కేవైసి నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దానికోసం రుణాలు పొందినవారు, పొందనివారు సంఘంలో సభ్యుడై ఉంటే చాలు వారు తమ ఆధారుకార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ప్రస్తుత పహనీ జిరాక్సు కాపీలతోపాటు 4 పాసుపోర్టుసైజు పోటోలు తీసుకుని సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

దివ్యాంగులకు గుర్తింపు,గౌరవం మంద కృష్ణమాదిగతోనే : కాళ్ల జంగయ్య

విహెచ్‌పిఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య

యాచారం, ఆగస్టు 28 ప్రభాతవార్త దివ్యాంగులకు సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగతోనే సాధ్యమైందని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాళ్ల జంగయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వాలపై ఎనలేని పోరాటాలు చేశామన్నారు. రూ. 200 ఉన్న ఫించన్ నేడు రూ. 4016 తీసుకుంటున్నామంటే నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్నామన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులకు గ్రామపంచాయితీ నుండి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్ల కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల ఫించన్ రూ. 3016 నుండి రూ. 4016కు పెంచిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ సలీం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతుల్ల సాయిలు, గ్రామశాఖ అధ్యక్షుడు గడల శ్రీనివాస్, నాయకులు మాధవస్వామి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

మాల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

యాచారం, ఆగస్టు 28 ప్రభాతవార్త మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం ఎంపిడివో విజయలక్ష్మి పరిశీలించారు. ముందుగా గ్రామపంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఉద్యానవనం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్ యార్డుల పనులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట గ్రామపంచాయితీ కార్యదర్శి రాజు, సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

-ప్రతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పని చేయాలి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్

కడ్తాల్,ఆగస్టు 28 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఇటీవల 115 అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థులను ఖరారు చేయగా కొందరు నాయకులు పనిగట్టుకుని ఒక వర్గానికి సోపోర్టింగ్‌గా బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలోపేతానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారు. గ్రౌండ్ లెవల్‌లో అనేక సర్వేలు, ఇంటెలిజెంట్ రిపోర్టు ముఖ్యమంత్రి తెప్పించుకుని అభ్యర్థులను ప్రకటించారు. ఎవరు గెలుపు గుర్రాలు అని వడపోత పోసి, అభ్యర్థులను ఖరారు చేశారు. సామాజిక కోణంలో కూడా ఆలోచించి అధిష్టానం నిర్ణయం తీసుకోగా కెసిఆర్‌ను మళ్లీ అభ్యర్థి విషయంలో పునరాలోచించాలని అనడం విడ్డూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాన్ని మార్చుకోమనడం విడ్డూరగా ఉందని కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. కెసిఆర్ నిర్ణయంపై గౌరవం ఉంటే ఇకనైనా ఇలాంటి పనులు మానుకుని పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇటీవలి కాలంలో నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి గౌరవ ముఖ్యమంత్రి అనేక సర్వేలు నిర్వహించే ప్రజల మద్దతు ఎవరికైతే ఎక్కువగా ఉందో వారినే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జైపాల్ యాదవ్‌ను కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వివిధ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ వైస్ చైర్మన్ బాలాసింగ్ వివిధ సభలలో ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఏ అభ్యర్థికి టికెట్ ఇచ్చిన కలిసి పని చేస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం తగదని కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా బాలాజీసింగ్ 2014లో కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ చేశారు. అన్ని ఆలోచన చేసే అన్ని సర్వేలలో ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరు రావడం వాళ్లు మళ్లీ ఆయనకే బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వడం జరిగింది. కెసిఆర్ ప్రతిపాదించి పంపిన అభ్యర్థికి, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన, ఏ హోదాలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేసి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తాని కంబాల పరమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటిసి జర్పుల సభ్యులు దశరథ్‌నాయక్, ఆమన్‌గల్ కడ్తాల్ మండలాల పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, కడ్తాల మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగువీరయ్య, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా, రమేష్, గొప్పిడి గోపాల్, కడ్తాల్ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, వార్డు సభ్యులు రామచంద్రయ్య, ఎఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, కడ్తాల్ టౌన్ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు బాలకృష్ణ, యాదవ్, నరసింహ, శ్రీశైలం, నాయకులు అంజి, ఎర్రరామకృష్ణ మంకీ శ్రీకాంత్, రాజశేఖర్, ప్రశాంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.

విజయానికి ఆత్మవిశ్వాసం, నిబద్ధత అవసరం: శ్వేత

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుహెచ్ అకాడమిక్ అఫైర్స్ డిప్యూటీ డైరక్టర్ శ్వేత

ఘట్‌కేసర్, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తూ అనుకున్న లక్ష్యాలను సాధించుకోవడానికి నిబద్ధతతో పనిచేయాలని జెఎన్‌టియుహెచ్ అకాడమిక్ అఫైర్స్ డిప్యూటీ డైరక్టర్ శ్వేత అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఒరియెంటేషన్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల సామర్థ్యాలపై ఉన్న నమ్మకమే సవాళ్లను స్వీకరించడానికి పట్టుదలతో ప్రోత్సహిస్తుందన్నారు. అకాంక్షలు, ఆశయాలు వృద్ధి చెందడానికి పునాధిగా విశ్వాసం పనిచేస్తుందని, వృత్తిపరమైన లక్ష్యాల వైపు నడిపించే తిరుగు లేని శక్తి అని ఆమె ఉద్ఘాటించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వక్త డాక్టర్ ఎ.చిరంజీవి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అకాడమిక్, ప్రొఫెషనల్‌లో విశ్వాసం, కంటెంట్, సహకారం ప్రాముఖ్యతపై అంతర్దృష్టితో కూడిన విషయాలను తెలియజేశారు. విజ్ఞానం, యాటిట్యూడ్, సిల్క్, హ్యూమన్ రిలేషన్స్‌పై వివరించారు. ఈసందర్భంగా అతిథులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.వీ.రమణారెడ్డి, డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఉదయ్‌కిరణ్, హెచ్‌అండ్‌ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎం.రాజేశ్వర్‌రెడ్డి, టీపీఓ నీలంసింగ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కురుమ రాములమ్మకు ప్రజాప్రతినిధుల నివాళి

కురుమ రాములమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

శంకర్‌పల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త: శంకర్‌పల్లి వైస్ ఎంపిపి కురుమ రాములమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం మిర్జాగూడ శివారులోని ఎంకెఎస్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో ఎదులాబాద్ క్రీడాకారులకు పతకాలు

త్వైకాండో పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ పొందిన విద్యార్థులు

ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలను సాధించారు. ఈనెల 23న రాష్ట్రస్థాయి త్వైకాండో పోటీలో పాల్గొని బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపిక య్యారు. ఈనెల 27న బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో నలుగురు క్రీడాకారులు పాల్గొనగా ఇద్దరు బంగారు, ఇద్దరు వెండి మెడల్స్ సాధించారు. కుంతడి ఆదిత్య, కంచుల మణికంఠలు గోల్డ్‌మెడల్స్‌సాధించగా కందుల కార్తీక్, బొట్టు ఇంషాంత్‌లు సిల్వర్ మెడల్స్ పొందారు. పతకాలతో పాటు నిర్వహకులు వీరికి ప్రశంసాపత్రాలను అందజేశారు. త్వైకాండో మాస్టర్ గ్యార నాగరాజు వీరికి మంచి శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి పోటీల్లో రాణించేలా కృషి చేశారు. ఈసందర్భంగా ఎదులాబాద్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు నలుగురిని అభినందించారు.

ఎస్‌డిఎఫ్ రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

ఎన్ఎఫ్‌సీనగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌అలీ

ఘట్‌కేసర్, ఆగష్టు 28, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలో అవసరమైన చోట్ల సిమెంట్, బీటీ రోడ్లు వేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో నిర్మిస్తున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆమె కమీషనర్ సాబేర్‌అలీతో కలిసి పరిశీలించారు. మంత్రి మల్లారెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.10 లక్షలు మంజూరు చేసి సిమెంట్‌రోడ్డుకు ఇటీవల శంకుస్థాపన చేయగా సీసీ రోడ్డు పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులు చేపట్టారు. మున్సిపల్‌లోని అన్ని వార్డుకు మంత్రి ఎస్‌డిఎఫ్ ద్వారా పది లక్షల రుపాయల చొప్పున నిధులు కేటాయించడంతో సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నామని ఆమె తెలిపారు. రానున్న రోజులలో మున్సిపల్ అభివృద్ధికి పాలక వర్గ సభ్యులు, అధికారులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, మాజీ ఎంపిటిసి జె.రమేశ్, మాజీ వార్డుసభ్యులు డి.బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు బస్వరాజ్, కరణ్‌జోకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కౌన్సిలర్ చైర్‌పర్సన్, కమీషనర్‌లను శాలువాలతో సన్మానించారు.

అమరు వీరులను మరవలేం

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త : విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా 2000 ఆగస్టులో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన బషీర్ బాగ్ పోరాటంలో అమరులైన వీరులను మరవలేమని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారంరెడ్డి భవన్‌లో సోమవారం బషీర్‌బాగ్ ఉద్యమ పోరాటంలో పోలీసుల కాల్పుల్లో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగం వృధా కాలేదని విద్యుత్ ప్రైవేటీకరణ నిలిచిపోయిందంటే వారి త్యాగ ఫలితమేనని తెలిపారు. అనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అది రంగారెడ్డి, జేరిపోతుల జనార్థన్, పిట్ల మల్లేశం, నాయ కులు ఐలయ్య, కొర్తివాడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు యూరియా దొరకడంలేదని అధైర్యపడవద్దు : ఎవో

జగదేవ్‌పూర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త): మండలంలోని ఏ ఒక్క రైతు యూరియా దొరకలేదని అధైర్యపడవద్దని మండలవ్యవసాయాధికారి వసంత రావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలంలో ప్రతిరోజు 700 నుండి వెయ్యి బస్తాల వరకు యూరియా సరఫరా అవు తుందన్నారు. యూరియా దొరకడంలేదని కొందరు రైతులు పెద్దమొత్తంలో కొనుగోలు చేసి ఇళ్లల్లో నిల్వ చేసుకుంటున్నారని, అలా చేయకుండా సరిపడా యూరియా మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఎకరానికి సగం బస్తా నుండి ఒక బస్తా మాత్రమే యూరియా సరిపోతుందని, అధిక మోతాదులో యూరియా వాడితే పంటకు తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరిగి పంట నష్టం జరిగి దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకే ఎరువులు వాడి అధిక లాభాలు పొందాలని సూచించారు. కాగా మంగళవారం జగదేవ్‌పూర్‌లో 500 బస్తాలు, మునిగడపలో వెయ్యి బస్తాల యూరియా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

-పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణారెడ్డి, కుమార్

మర్కుక్, ఆగస్టు 28 (ప్రభాతవార్త): ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణారెడ్డి, కుమార్ కోరారు. సోమవారం పాములపర్తి, మర్కుక్, దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పాతూరు, ఎర్ర వల్లి, యూసుఫ్‌ఖాన్‌పల్లి, వర్ధరాజ్‌పూర్, శివారువెంకటాపూర్, ఇప్పల గూడెం, భవానందపూర్ కెజిబివి, చేబర్తి తదితర పాఠశాలల్లో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ పూర్తిస్థాయి ఖాళీలతో 13 500 పోస్టులు నూతన డిఎస్సీ నోటిఫికేషన్ వేయాలని, పిఆర్‌సి కమిటీ ఏర్పాటుచేసి ఐఆర్ ప్రకటిం చాలని, 2003 డిఎస్సీకి పాత పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 2004 తర్వాత అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరికీ సిపిఎస్ రద్దుచేసి కెజిబివిలకు రెగ్యులర్ పే స్కేల్ అమలు చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, నీరుడి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబొద్దీర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసచారి, నాయకులు శ్రీధర్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దిలీప్, ముత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

బెజ్జంకి, ఆగస్టు 28, ప్రభాతవార్త : మండలపరిధిలోని బేగంపేట గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు, ఎస్ఐ నరేందర్‌రెడ్డి విద్యార్థు లకు మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,బాల్య వివాహాల వలన ఎర్పడే పరిణామాలు, సోషల్ మీడియా ప్రభావం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ఇబ్బందులకు గురి చేసిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 లేదా షీటీమ్ వాట్సప్ 8712667434, స్నేహిత మహిళా సపోర్టు 9494639498, మహిళా పోలీసు స్టేషన్ 8712667435కు ఫోన్ చేయాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్పంగా ఉంచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి

బెజ్జంకి, అగస్టు 28, ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత చిలువేరు శ్రీనివాస్‌రెడ్డిని కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి క్షణం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నాం ప్రభాకర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు రోడ్డ మల్లేశం, నాయకులు శీలం నర్సయ్య, గంగాధర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకుగానూ నవీన్‌కుమార్‌కు అవార్డు అందజేత

సిద్దిపేట రూరల్, అగస్టు 28, ప్రభాతవార్త: వాసవీ, ఆర్యవైశ్య మహాసభ, అలయన్స్ క్లబ్ అమర్‌నాథ్, కేదారినాథ్ అన్నదాన సేవా సమితిలతో పాటు పలు సేవా సంస్థల ద్వారా సేవలను అందిస్తున్న మాంకాల నవీన్ కుమార్‌కు ప్రతిభా బంగారు నంది అవార్డును అందించడం జరిగిందని శ్రీ మంజునాథ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంజులగౌడ్ అన్నారు. హైదారా బాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్య క్ర మంలో మధర్ థెరిస్సా స్ఫూర్తితో నిర్వహిస్తున్న శ్రీమంజునాథ ఫౌండేషన్ ద్వారా ప్రతిభా బంగారు నంది అవార్డును నవీన్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నవీన్ సేవలను గుర్తించి 2023-24కు గానూ అవార్డు అందించడం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అవార్డు గ్రహీత నవీన్‌కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డును అందజేసిన మంజునాథ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ శ్రీ సరస్వతీ ఉపాసకులు, సినీ నటులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తా

నాగారం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,ఆగస్టు28,ప్రభాతవార్తః నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.సోమవారం మున్సిపాలిటీ పరి

మహిళలు,బాలికలు ఆత్మరక్షణ విద్యాలలో తర్ఫీదు తీసుకోవాలి

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
మహిళలు ,బాలికలు ఆత్మరక్షణ విద్యాలలో తర్ఫిదు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. కోడంగల్ కస్తూర్బా కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇటీవల న్యూ మంక్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ సౌత్ ఇండియా కుంగ్ ఫు ,కరాటే చంపియాన్ షీప్ -2023లో విజేతలుగా నిలిచినా ఇద్దరు విద్యార్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు,బాలబాలికలు చదువుతో పాటుగా ఆత్మరక్షణ విద్యాలు కూడా నేర్చుకోవాలని, ఎప్పుడు ఆపా వచ్చిన ఎదుర్కొనుటకు ఆత్మరక్షణ విద్యాలు ఎంతో ఉపయోగపడుతాయని కుంగ్ఫు,కరాటే విద్యాల ద్వారా ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయ పడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

డిగ్రీ కళాశాలలో నోట్ పుస్తకాలు పంపిణీ

తాండూరు టౌన్ ఆగస్టు28,ప్రభాతవార్త :
తాండూరు ప్రజలకు సేవ చేయడమే శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని పలువురు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం తాండూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,పీపుల్స్ డిగ్రీ కళాశాలలో శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....పేద విద్యార్థులకు తమ వంతుగా సహకారం అందించడమే లక్ష్యంగా శుభప్రద్ పటేల్ ట్రస్ట్ ముందుకు వెళ్లుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ భాను ప్రసాద్,ప్రిన్సిపల్ రవీందర్,అధ్యాపకులు యువసేన సభ్యులు బాలు,చంద్రశేఖర్,శ్రీశైలం,నరేష్ గౌడ్,సాయి కుమార్, విజయ్,రమేష్ నాయక్,విద్యార్థులు పాల్గొన్నారు.

2023-24 సంవత్సరానికి ఎస్‌జిఎఫ్ క్రీడాకారుల ఎంపిక

-జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఈ నెల 30 నుంచి పెద్దేముల్ జోన్‌లో పెద్దేముల్, ధారూర్, కోటపల్లి మండలాల విద్యార్థినీ, విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి వివిధ క్రీడాంశాలలో జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల(బాలుర) ప్రాంగణంలో నిర్వహించబడుతుందని జోనల్ సెక్రటరి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎంపిక ప్రక్రియలో పాల్గొను విద్యార్థినీ, విద్యార్థులు అండర్ 14లో 8వ తరగతిలోపు వారు 1-1-2010 తరువాత జన్మించి వారు, అండర్ 17లో 10వ తరగతిలోపు వారు 1-1-2007 తరువాత జన్మించివారు మాత్రమే అర్హులని అన్నారు. జోనల్ స్థాయి ఎంపిక ప్రక్రియలో భాగంగా తేది 30-08-2023 బుదవారం అండర్ 17, 14 వయసు గల బాలబాలికలకు కబడ్డి, వాలిబాల్ ఎంపిక నిర్వహించబడుతుందని అన్నారు. 1-9-2023 నాడు ఖో ఖో, వాలిబాల్, 2-9-2023 నాడు అండర్ 14,17 బాల బాలికలకు అథ్లెటిక్స్ ఎంపిక, 4-9-2023 నాడు అండర్ 14, 17 బాలబాలికలకు క్రికెట్ ఎంపిక నిర్వహించబడుతుందని అన్నారు.ఎంపిక ప్రక్రియలో పాల్గొను క్రీడాకారులు వయసు దృవీకరణ పత్రం, బోనాఫైడ్‌ను సమర్పించాలని అన్నారు. బోనాఫైడ్‌పై ఆదార్‌కార్డు నెంబర్ తప్పనిసరి రాసి ఉంచాలని అన్నారు. క్రికెట్‌లో పాల్గొను క్రీడాకారుల ఆటకు సంబందించిన బంతులు, వికెట్లు మాత్రమే ఉంటాయని అన్నారు. మిగతా క్రీడా పరికరాలు ఎవరికి వారు తమ వెంట విదిగా తెచ్చుకోవాలని అన్నారు. క్రీడాకారులు విదిగా ఉదయం 10 గంటలలోపు క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని అన్నారు.

గ్రెన్ ఆండ్ సీడ్స్ మర్చంట్ నూతన కార్యవర్గం ఎన్నిక

-అధ్యక్షులుగా వెంకట్‌రాములు గౌడ్, కార్యదర్శిగా పటేల్ కిరణ్

గ్రెన్ ఆండ్ సీడ్స్ మర్చంట్ నూతన కార్యవర్గం

తాండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:
తాండూరు పట్టణం నెహ్రూగంజ్‌లోని ది గ్రేన్ ఆండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్.వెంకట్‌రాములు గౌడ్, ఉపాధ్యక్షులుగా బికు మండ్ల శ్రీధర్, కార్యదర్శిగా పటేల్ కిరణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ భోజిరెడ్డి, కోశాధికారిగా బనకారి కృష్ణ, సభ్యులుగా పటేల్ రాంరెడ్డి, సల్లా దామోదర్, బంటారం సుధాకర్, దినేష్ సింగ్ ఠాకూర్, కట్కం వీరేందర్, మంకాల రవీందర్, రాజేష్ సోని, శంబుని నర్సింలు, జి.మల్లప్పలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు, అసోసియేషన్ ప్రతినిధులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

దౌల్తాబాద్, ఆగస్టు 28 ప్రభాతవార్తః
మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 50 మంది ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలతో ఎమ్మెల్యే ఆహ్వానించారు. బీఆర్ఎస్ పటిష్టతకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భానుప్రకాశ్, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్నాటకలో హామీలు అమలు చేయించాలి

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,ఆగష్టు 28ప్రభాతవార్త
ఎన్నికల వేళ దొంగల్లా ఊర్ల మీద పడి దొంగ హామీలతో ప్రజలనుమభ్య పెట్టి ఓట్లు వేసుకోవడానికి తప్ప కాంగ్రెస్ పార్టీ హామీలు నిజమైన హామీలు కావని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు ఒకవేళ ఏఐసీసీ అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డిలకు దమ్ముంటే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కాళ్ళు పట్టుకుంటారో ముందు కర్నాటకలో అమలు చేసి ఇక్కడ హామీలు ఇవ్వాలని సవాల్ విసిరారు.కేవలం ప్రజలను మభ్యపెట్టి ఉత్తుత్తి హామీలు ఇవ్వరాదని హితవు చచెప్పారు.కర్నాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లాకు చెందిన ఖర్గే ఏఐసీసీ హోదాలో ఈనెల 26న జరిగిన చేవెళ్ళ సభలో టీపీసీసీ రేవంత్‌రెడ్డితో కలిసి తెలంగాణాలో తమ ప్రబుత్వం ఏర్పడితే ఎస్సీ,ఎస్టీలకు 12లక్షలు దళిత,గిరిజన బంధు,అర్హులైన వారికి రూ.4వేలు పెన్షన్,రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రజలను మభ్యపెట్టేలా ఎన్నికల హామీలు ఇచ్చారని,కానీ దమ్ము,ధైర్యం ఉంటే సొంత రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రేస్ ప్రభుత్వంలో ముందు ఈ పథకాలను అమలు చేస్తే ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారని చెప్పుకొచ్చారు.స్వంత అమ్మకు బువ్వ పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్న చందంగా ఖర్గే తీరు ఉందని ఎద్దేవా చేశారు.50 ఏళ్ళ కాంగ్రేస్ పాలనలో పేదలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఇవ్వాలన్న సోయి ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు.గత కాంగ్రేస్ పాలనలో స్కాంలు,కుంభకోణాలు చేసి రాష్ట్ర సంపదను దోచుకొని జైలు పాలయ్యారని ఆరోపించారు.కానీ ప్రస్తుత సీఎం కేసీఆర్ తెలంగాణా సంపదను పెంచి పేదలకు పంచుతున్నాడని దానికి దీక్ష దక్షతలు కావాలని ఎమ్మెల్యే అన్నారు. అందుకు కాంగ్రేస్ పాలనలో ఇసుక మైనింగ్‌పై 7 వందల కోట్లు రాష్ట్ర అదాయం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

రాగా నేడు అదే ఇసుక మైనింగ్‌పై 8 నుంచి 10వేల రూపాయలు ఆదాయం రాష్ట్రానికి వస్తున్నట్లు చెప్పారు.తెలంగాణాలో మూడవ సారి తమ సీఎం అభ్యర్ది కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నాడని అదే కాంగ్రేస్,బీజేపీ పార్టీల్లో ముఖ్యమంత్రి అభ్యర్ది ఎవరో ప్రకటించాలని సవాల్ విసిరారు.ఎలాగో అధికారంలోకి రామని తెల్సి కాంగ్రేస్ పార్టీ నేతలు ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టేలా ఉత్తుత్తి హామీలు ఇస్తున్నారని విమర్శించారు.కొడంగల్,కోస్గీ మున్సిపాలిటీలకు అదనంగా రూ.10కోట్లు చోప్పున నిధులు మంజూరీ కావడంజరిగిందని,వారం రోజుల్లో టెండర్‌లు ఖరారు చేసి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అంతకు ముందు ఎమ్మెల్యే పట్టణంలోని సన్‌సిటికాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలసుకున్నారు.అనంతరం మైనార్టీ బంధు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, పీఏసీఎస్‌అద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ క్రిష్ణ,సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, సయ్యద్ అంజద్,శంకర్‌నాయక్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబులతో పాటు నాయకులు నరోత్తంరెడ్డి,నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్,బిజెపి పార్టీల నాయకుల దృశ్యం

-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్

కోట్‌పల్లి, ఆగస్టు 28,ప్రభాతవార్త;
బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నివాసంలో కోట్‌పల్లి మండల పరిధిలోని కోత్తపల్లి ,ఎన్కెపల్లి గ్రామస్థులు కాంగ్రెస్,బీజెపి,పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే ప్రతి ఇంటికి మీషన్ భగీరథ ద్వారా మంచినీరు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24, గంటలు విద్యుత్తు ఇవ్వలేదన్నారు. అదే బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగనే రైతులకు వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్తు ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల కోసం రైతుబంధు ద్వారా ఎంతో మంది రైతులకు మేలు చేకుర్చడం జరిగిందన్నారు. రైతుబీమా పథకం,పేదల కోసం కళ్యాణా లక్ష్మి,షాధిముభారక్, బీసీ బంధు, మైనార్టీ బంధు, దళిత బంధు ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.రైతులకు రూ.1,లక్ష రూపాయాలు రుణమాఫీ చేయడం ఎంతో మంది రైతులకు మేలు జరిగిందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మికులు చేసిన బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి 100, మంది పైగా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో మండల సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్,మండల రైతుబంధు అధ్యక్షులు సత్యం,కోత్తపల్లి సర్పంచు గోడ్డలి మల్లయ్య, నాయకులు ఫయాజ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో దుర్గమాత ఆలయానికి పూర్వవైభవం

-కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ కృషితో అద్భుతంగా తీర్చిదిద్దబడిన ఆలయం
-సెప్టెంబర్ 1 నుండి 3 రోజుల పాటు యజ్ఞహోమాలు

కొత్తూర్, ఆగస్టు 28. ప్రభాతవార్త :
ప్రతి మనిషికి మానవత్వంతో పాటు దైవత్వం చాలా అవసరమని కొత్తూర్ పురపాలిక కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ నిరూపించుకున్నారు. గత 30సంవత్సరాలుగా అటు రాజకీయంగా, ఇటు ప్రజానాయకుడిగా ప్రజలకు అండగా ఉంటూ, ప్రజాసేవ చేస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ, తోటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్. ప్రజలలో హృదయంలో తనకంటూ ముద్ర వేసుకున్న వ్యక్తిగా, దైవ హృదయంలో కూడా చోటు దక్కించుకున్న వ్యక్తి కోస్గి శ్రీనివాస్. కొత్తూర్ పురపాలికలోని తిమ్మాపూర్ చౌరస్తాలో పురాతన కాలం నుండి కొలువై ఉన్న దుర్గమ్మ తల్లి మందిరం శిథిలావస్థకు చేరడంతో కోస్గి శ్రీనివాస్ ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించుకున్నారు. తను స్వయంగా 60లక్షల రూపాయాలతో అమ్మవారి గుడిని నిర్మించి, దుర్గామాత అమ్మవారి ఆలయానికి పూర్వవైభవం తెచ్చాడు. ఇక్కడి గ్రామస్థులు అమ్మవారికి నిత్యం పూజలు చేస్తుంటారు. అయితే గత కొంతకాలంగా ఆలయం పూర్తిగా శిథిలమై పోయి దీనావస్థకు చేరింది. భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంటే, ఆలయ వైభవం రోజురోజుకు తగ్గుతూ వస్తుంది. ఆలయాన్ని పునరుద్ధరించాలని సంకల్పంతో కంకణం కట్టుకున్నానని తెలిపారు. దుర్గామాత అనుగ్రహంతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న ఈ ఆలయానికి సంబంధించి, విగ్రహ ప్రతిష్టాపన సెప్టెంబర్ 1వ తేది నుండి మూడు రోజుల పాటు యజ్ఞ హోమాలతో అమ్మవారి ఉత్సవాలు జరుగుతాయని కోస్గి శ్రీనివాస్ తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి పురపాలికతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయం

కాంగ్రెస్ రావాలంటే యువత పాత్ర ఎంతో కీలకం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్

కోట్‌పల్లి, ఆగస్టు 28,ప్రభాతవార్త;
గత కాంగ్రెస్ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి తోడ్పడిందని కాంగ్రెస్ పార్టీ రావలంటే యువత పాత్ర ఎంతో కీలకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగనే ఎస్సీల రిజర్వేషన్లు 18,శాతంకు అమలు చేయడం జరుగుతుందన్నారు, అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు రూ,12 లక్షల ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు.రైతులకు ఏక కాలంలో 2, లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. సోంత స్థలం ఉంటే ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయం, భూమి ఉన్న రైతులతో పాటు ఎకరానికి రూ. 15 వేలు సాయం భూమి లేని ఉపాధిహమి రైతు కూలీలకు రూ. 12 వేలు సాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాలల్లో గత పాలనలో వేసిన రోడ్లు తప్పా బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమి లేదన్నారు. గ్రామాలలో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇందులో గ్రామ కమీటీ మహమ్మద్ బంటు నాబి, ఉపాధ్యక్షులుగా కె,రాంచెందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి ఎండీ హశం, మైనార్టీ అధ్యక్షులు నవాజ్, వైస్ ప్రెసిడెంట్ తాజాద్దిన్, యూత్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్, సోషల్ మీడియా అధ్యక్షులు అక్రమ్, పంచాయతీ రాజ్ నవాజ్‌ద్దిన్, కిసాన్ సెల్ గోపాల్‌రెడ్డి, మహిళ అధ్యక్షులు అనిత, ఉపాధ్యక్షులు కావలి కౌసల్య, జాయింట్ సెక్రెటరీ మనీర్, వెంకట్, ప్రచార కమిటీ అధ్యక్షులు సంజీవ, జహీర్, జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, శివ,బురాన్,అబేద్, రవి, ఎస్సీసెల్ అధ్యక్షులు బుట్టమీది అనంతయ్య, ఉపాధ్య క్షులు అనందంలను ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో వికారాబాద్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఆన్సారీ,వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు రాచిరెడ్డి, మాధవ్, రాంచెందర్‌రెడ్డి,(టిల్లు) డాకా మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి,ఏసు,రాములునాయక్, తలారి రాజు, శ్రీకాంత్‌రెడ్డి, అక్బర్, వెంకట్‌రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అశోక్, సోషల్‌మీడియా అనంద్, ఎస్టీసెల్ అధ్యక్షులు వినోద్‌నాయక్, ఎస్సీసెల్ అధ్యక్షులు శశికాంత్, మైనార్టీ సెల్ మోహిన్, రమేష్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో గ్రామ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్

పాఠశాలకు కంప్యూటర్‌లు, ల్యాబ్, స్మార్ట్ టివి అందజేత

శామీర్‌పేట, ఆగస్టు 28, ప్రభాతవార్త
అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అడమ ఫర్టిలైజర్ కంపెనీ వారు కంప్యూటర్ ల్యాబ్, స్మార్ట్ టివి, 17కంప్యూటర్లను ఉచితంగ అందజేశారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం అడమ ఫర్టిలైజర్ కంపెనీ వారి ద్వారా నిర్మాణ్ ఎన్‌జిఓ వారు ఒక కంప్యూటర్ ల్యాబ్‌ను, ఒక స్మార్ట్ టివిని, 17కంప్యూటర్లను వారు విద్యార్థుల కోసం అందజేశారు. అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అడమ కంపెనీ వారు చేయూత నివ్వటం పట్ల గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి,హెచ్ఎం జె.నర్సింగ్ రావులు వారికి దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడమ కంపెనీ సిఇఓ సాహిన్ ఓజ్ ఖాన్, నిర్మాణ్ ఎన్‌జిఓ సిఇఓ అనురాధ, డైరక్టర్ అనిల పొలిమిట్ల, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి, హైస్కూల్ హెచ్ఎం జె.నర్సింగ్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అడమ కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు, గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్,పలువురు ప్రజాప్రతినిధులు

ప్రజలు దైవ చింతనను అలవరచుకోవాలి

కీసర,ఆగస్టు28,ప్రభాతవార్తః
ప్రజలు దైవ చింతనను అలవరచుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.సోమవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీ మహిళలు మంత్రికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మంత్రి కాలనీలోని దుర్గమ్మ అలయానికి 2 లక్షలు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,నాగారం పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డికి రాఖీ కడుతున్న ఇందిరా ప్రియదర్శిని కాలనీ మహిళలు

ఎమ్మెల్యేగా మరోసారి రోహిత్‌రెడ్డి గెలవడం ఖాయం

-విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు అవుసలి రవికుమార్, వడ్ల శ్రీనివాస్

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వబ్రాహ్మణులు

పెద్దేముల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:
తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న పైలెట్ రోహిత్‌రెడ్డి మళ్ళి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు అవుసలి రవికుమార్, వడ్ల శ్రీనివాస్ అన్నారు. తాండూరు ఎమ్మెల్యేగా మరోసారి పోటిచేసేందుకు సిఎం కేసిఆర్ పైలెట్ రోహిత్‌రెడ్డికి బిఆర్ఎస్ టికెట్ కేటాయించడంతో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, సభ్యులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ,రవికుమార్,వడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తాండూరు అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తెచ్చి నిరంతరం, కృషి పట్టుదలతో తిరుగులేని నాయకుడిగా పైలెట్ రోహిత్‌రెడ్డి ఎదిగారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతు సబ్బండ వర్గాల ప్రజల హృదయాలలో రోహిత్‌రెడ్డి సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తు వారి సమస్యల పరిష్కారానికి మార్గము చూపుతున్న మహోన్నత వ్యక్తి రోహిత్‌రెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏ.రవికుమార్, వడ్ల వెంకటేశం, ప్రభాకర్‌చారీ, సంగమేశ్వర్‌చారీ, ఏ.జగదీష్, వడ్ల బ్రహ్మయ్య, వడ్ల రాములు, రాఘవేందర్, వేదాంతచారీ, రఘుచారీ, వెంకటేష్‌చారీ, క్రిష్ణచారీ, విజయభాస్కర్‌చారీ,శ్రీనివాస్‌చారీ తదితరులు ఉన్నారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం బొర్డు మెంబర్‌గా నియమితులైన యంపి రంజిత్‌రెడ్డి సతీమణి సీతా రంజిత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

యువత ఉన్నతమైన లక్ష్యాలతో ఎదగాలి

-అసిస్టెంట్ రిజిస్ట్రార్ దేవనూర్ భీమ్‌రాజ్

మొయినాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త
యువత యుక్త వయసులో ఉన్నప్పుడే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటి కనుగుణంగా ఎదగాలని డా. దేవనూర్ భీమ్‌రాజ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నారు, ఆదివారం మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో కీర్తి శేషులు కర్రోళ్ల కిష్టయ్య గారి జ్ఞాపకార్థంగా వారి కుటింభీకులు, ఆర్గనైజ్ చేసి గ్రామస్థాయిలో సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్విహించారు, ఈ టోర్నమెంట్‌లో గ్రామ స్థాయి నుండి మొత్తం ఆరు క్రికెట్ టీమ్‌లు ఉత్సహంగా పాల్గొన్నాయి, వన్‌డే టోర్నమెంట్‌లో హోరా, హోరిగా సాగిన ఆటలో చివరిగా ఫైనల్ కి ఎన్,ఎమ్.ఆర్, మరియు సిక్స్‌టార్స్ టీమ్‌లు పాల్గొని, 6స్టార్స్ టీమ్ పై, ఎన్,ఎమ్,ఆర్, టీమ్ ఘణ విజయం సాధించారు, మొత్తం టోర్నమెంట్‌లో పాల్గొని మంచి ప్రదర్శనను కనపర్చిన ఆటగాలకు మ్యానఫ్‌దమ్యాచ్‌లను కైవసం చేసుకున్నారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా డా.దేవనూర్ భీమ్‌రాజ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వారికి కర్రోళ్ల కుటుంభీకులు ఘణంగా స్వాగతం పలికి సన్మానించారు, అన్నంతరం ఆయన గెలుపొందిన టీమ్‌లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్‌లో గెమ్‌లను ఆపి, గ్రౌండ్‌లో ఆటలు ఆడడం వల్ల మంచి